క్లుప్తంగా

వెలుగుతున్న వీధి లైట్లు



వెలుగుతున్న వీధి లైట్లు

సాక్షి ఎఫెక్ట్..

నస్పూర్: 'వెలుగని వీధి లైట్లు.. ఇబ్బందుల్లో వాహనదారులు' శీర్షికన ఈనెల 17న ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పట్టణ పరిధిలోని శ్రీ వేంకటేశ్వర ఆలయం నుంచి రాయల్ గార్డెన్ చౌరస్తా వరకు గల సెంట్రల్ లైటింగ్‌లోని వీధి లైట్లకు మరమ్మతు చేయించారు. తమకు ఇబ్బందులు తొలగేలా చొరవచూపిన 'సాక్షి'కి పలువురు వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



కమలాకర్‌ను సన్మానిస్తున్న బాల్యమిత్రులు

జన్నారం: మండలంలోని కిష్టాపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు దాముక కమలాకర్ ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నాడు. దీంతో అతన్ని బాల్యమిత్రులు ఆదివారం జన్నారంలో సన్మానించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ జాడి శంకరయ్య, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బంద్ర లక్ష్మణ్‌రావు, పీడీ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య, నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ నాయక్, సీనియర్ జర్నలిస్టు ముస్తాఫా, మాజీ సర్పంచ్ గంగాధర్, మామిడి శంకర్, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడికి అండగా..



మల్లేశ్‌కు నగదు అందజేస్తున్న స్నేహితులు

తాండూర్: కేన్సర్‌తో మంచానికే పరిమితమైన స్నేహితుడికి తోటిమిత్రులు అండగా నిలిచారు. మండలంలోని తంగళ్లపల్లి గ్రామానికి చెందిన అలవేణి మల్లేశ్ తాండూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1998–99 సంవత్సరంలో పదో తరగతి చదివారు. వివాహ అనంతరం మంచిర్యాలలో ఉంటూ ఆర్టీసీలో కాంట్రాక్ట్ డ్రైవర్‌గా విధులు నిర్వహించేవారు. విధి వక్రీకరించి కేన్సర్ బారినపడిన మల్లేశ్ కుటుంబానికి స్నేహితులు రూ.50 వేల నగదు, నిత్యావసర సరుకులు అతని ఇంటికి వెళ్లి అందజేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నెన్నెల: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.7.15 లక్షల విలువైన చెక్కులను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు అందజేసినట్లు తెలిపారు. నాయకులు గట్టు మల్లేశ్, హరీశ్‌గౌడ్, మల్లాగౌడ్, సాంబమూర్తిగౌడ్, సంధ్య, పెంటాగౌడ్ పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

మంచిర్యాలరూరల్(హాజీపూర్): త్రైత సిద్ధాంతం, ప్రబోధ సేవా సమితి, లక్సెట్టిపేట ఇందుజ్ఞాన వేదిక కమిటీ, కొడిమ్యాల కమిటీల ఆధ్వర్యంలో పెద్దంపేట గ్రామంలో ఆదివారం ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, ఆధ్యాత్మిక గ్రంథాలు పంపిణీ చేశారు. ముందుగా ఆధ్యాత్మిక గ్రంథాలను పరిచయం చేస్తూ ప్రచారం చేశారు. కమిటీ సభ్యులు రాజు, రాకేశ్, నాగిరెడ్డి, రవి, సునీత, రవళి, రశ్మిత పాల్గొన్నారు.

ఊసేలేని ఇందిరమ్మ ఇళ్లు

బెల్లంపల్లి: మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల ఊసే లేకుండా ఉందని ఎంసీపీఐ (యూ) జిల్లా సహాయ కార్యదర్శి పి.వెంకటేశ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతుండగా మున్సిపాలిటీ పరిధిలో కేటాయించలేదని తెలిపారు. సమావేశంలో రమేశ్, సతీశ్, రాహుల్ పాల్గొన్నారు.

ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



పద్దనపల్లిలో..



జిల్లాకేంద్రంలోని హమాలీవాడలో..



సోమగూడెంలో..

జిల్లాలో ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చిన మహిళలు, యువతులు ప్రధాన కూడళ్ల వద్ద పెట్టారు. బతుకమ్మ..బతుకమ్మ ఉయ్యాలో అంటూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ ఆడిపాడారు. వాడవాడల్లో సందడి నెలకొంది. వర్షంలో సైతం ఆనందోత్సాహాల మధ్య ఆడిపాడారు. - సాక్షి నెట్‌వర్క్



నస్పూర్ కాలనీలో



దండేపల్లిలో



ఆర్కే 6 కాలనీలో..



పానకల్‌లో..



మందమర్రిలో..



జిల్లా కేంద్రంలోని శ్రీనివాసకాలనీలో..



బెల్లంపల్లి: పెద్దనపల్లి బస్తీలో



ఆర్కేపీలో..



జైపూర్:వెంకటేశ్వర స్వామి టెంపుల్ వద్ద..



చెన్నూర్ మహంకాళివాడలో



భీమారంలో..

నర్సయ్య ఆశయాలు కొనసాగిద్దాం

- ఏఐటీయూసీ నేతలు
- ఘనంగా వర్ధంతి



నర్సయ్య చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఏఐటీయూసీ నేతలు

శ్రీరాంపూర్: కార్మికోద్యమ నేత, కామ్రేడ్ పుచ్చకాయల నర్సయ్య ఆశయాలను కొనసాగిద్దామని ఏఐటీయూసీ నేతలు తెలిపారు. సీసీసీ కార్నర్‌లోని నర్సయ్య భవన్‌లో నర్సయ్య 31వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, బ్రాంచీ సెక్రెటరీ ఎస్కే బాజీసైదా మాట్లాడుతూ తన జీవితాంతం కార్మిక వర్గ ప్రయోజనాలే లక్ష్యంగా పని చేశారన్నారు. ఎన్నో ఉద్యమాలు చేసి కార్మికులకు హక్కులు సాధించి పెట్టారన్నారు. యూనియన్ బ్రాంచి ఉపాధ్యక్షుడు కొట్టి కిషన్‌రావు, సహాయ కార్యదర్శి మోతుక్కూరి కొమురయ్య, సీపీఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, జీఎం కమిటీ చర్చల ప్రతినిధులు బద్రి బుచ్చయ్య, నాయకులు మురళీచౌదరి, నర్సింగరావు, ఆకుల లక్ష్మణ్, అఫ్రోజ్‌ఖాన్, సంఘం సదానందం, లింగం రవి, మొగిలి లక్ష్మణ్ పాల్గొన్నారు.



వైకుంఠధామం నిర్మించేదెప్పుడో?

దండేపల్లి: మండలంలోని గూడెంలో గోదావరినది ఒడ్డున నిర్మించిన వైకుంఠధామం మూడేళ్ల క్రితం వరదలో కొట్టుకుపోయింది. ఇప్పటికి పునఃనిర్మాణం గురించి అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు. గ్రామంలో ఎవరైన మరణిస్తే నూతన వంతెన సమీపంలో దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారు. అధికారులు, పాలకులు వెంటనే స్పందించి వరద తాకిడి లేని ప్రాంతంలో వైకుంఠధామం నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆర్థికసాయం

నెన్నెల: మండలంలోని గంగారాం గ్రామానికి చెందిన లింగంపల్లి అంకయ్య గుండె, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఆస్పత్రికి వెళ్లేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో నెన్నెల కోవిడ్ వలంటరీ బృందం వ్యవస్థాపకుడు, ఉపాధ్యాయుడు భీంపుత్ర శ్రీనివాస్ ముందుకొచ్చి వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా రూ.15 వేలను సేకరించారు. ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. యువ నాయకులు జాడి రాజ్‌కుమార్, షాకీర్‌పాషా, శ్రీరాముల నవీన్, దేవేందర్, ఏసులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పీఎస్సార్ జన్మదిన వేడుకలు



జిల్లా కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



కేక్ కట్ చేస్తున్న నాయకులు

మంచిర్యాలటౌన్: మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు (పీఎస్సార్) జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. విశ్వనాథ ఆలయంలో ప్రత్యేకంగా పూజలను చేసి, ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దేవాపూర్ అదానీ ఓరియంటెడ్ సిమెంట్ కంపెనీ యూనియన్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే సోదరుడు సత్యపాల్‌రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

- మంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంచిర్యాల కార్పొరేషన్ కార్యాలయంలో గౌరవ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. నాయకులు బూడిద శ్యామ్ కుమార్, ఆవుల శ్రీను, చిప్పకుర్తి లింగయ్య, ఆవునూరి రాజేశం, మధుకర్, సుధాకర్, లక్ష్మీనారాయణ, వెంకటి రాజేందర్ పాల్గొన్నారు.

నస్పూర్: సీసీసీ కార్నర్ వద్ద మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పీఎస్సార్ నేతృత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ, వర్కింగ్, ప్రెసిడెంట్ బూడిద శ్యాం, నస్పూర్ ఏరియా అధ్యక్షులు కొయ్యాల వెంకటి, నాయకులు ఆవునూరి శ్రీనివాస్, మద్దర్ల సతీశ్, రాజేందర్, అబీబ్, రాజం, మొగిలి, శ్రీను, రాజేశం, లింగయ్య, మధుకర్ పాల్గొన్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



మందమర్రిలో నివాళులర్పిస్తున్న నాయకులు



తాండూర్‌లో..

తాండూర్/మందమర్రిరూరల్/మంచిర్యాలరూరల్ (హాజీపూర్): తెలంగాణ ఉద్యమ కురువృద్ధుడు, పద్మశాలి ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. తాండూర్, మందమర్రిలో పద్మశాలీలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మామిడాల రాజేషం, మద్దికుంట రామచందర్, కామని శ్రీనివాస్ , సత్యనారాయణ, సంతోష్ నాగరాజు, అనిల్, చంద్రశేఖర్, అంజన్న, బత్తుల శ్రీనివాస్, తిరుపతి, శంకర్, ప్రభాకర్, వేణు, సురేష్ పాల్గొన్నారు.

- కొండా లక్ష్మణ్‌బాపూజీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల బైపాస్‌రోడ్ చౌరస్తాలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ కోసం తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలి తుది శ్వాస వరకు పాటుపడ్డారని గుర్తుచేశారు. అధ్యక్షుడు బండి మల్లికార్జున్, సభ్యులు అంకం వాసు, వేముల రమేశ్, కుమారస్వామి, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డం సుధాకర్, పట్టణ అధ్యక్షుడు రాంసత్తయ్య, నాయకులు బొట్ల సత్యనారాయణ, నల్ల దేవేందర్, తిరుపతి, నాగరాజు, శంకర్, కుటుంబరావు, బోసు, రాయలింగు పాల్గొన్నారు.

■ బొగ్గుబాయి వార్తలు

ఎస్టేట్స్ అధికారికి సన్మానం

శ్రీరాంపూర్: సింగరేణి శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో జూనియర్ ఎస్టేట్స్ అధికారిగా పని చేస్తున్న ఎలుముల మహేశ్‌ను హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అభినందించారు. ఆదివారం హైదరాబాద్‌లోని బిట్స్‌పిలానీలో ప్రముఖ రచయిత నాగేందర్ రాసిన 'అమ్మ ఒడి నా తెలంగాణ' పుస్తకావిష్కరణ జరిగింది. ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్ దత్తాత్రేయ, సింగరేణి సీఎండీ బలరాం హాజరయ్యారు. ఈ పుస్తక రచనలో సింగరేణి అంశాలు పొందుపర్చడానికి సహకరించినందుకు గాను మహేశ్‌ను సన్మానించి, పుస్తకాన్ని అందించారు. ఏరియా జీఎం కార్యాలయం అధికారులు, ఉద్యోగులు ఆయన్ను అభినందించారు.

బతుకమ్మ వేడుకను విజయవంతం చేయాలి

మందమర్రిరూరల్: ఈనెల 23న శ్రీరాంపూర్‌లోని ప్రగతి స్టేడియంలో హెచ్‌ఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ వేడుకను ,విజయవంతం చేయాలని యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వెల్డి సుదర్శన్ ఓ ప్రకటనలో కోరారు. మహిళలు పాల్గొనాలని కోరారు. ముఖ్యఅతిథిగా హెచ్‌ఎంఎస్ గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ హాజరవుతారని తెలిపారు.

వాకింగ్ ట్రాక్ ఇదేనా?

- వర్షాలకు గుంతలమయం
- పెరిగిన ముళ్లపొదలు
- వాకర్స్‌కు ఇబ్బందులు
- నిర్వహణ గాలికొదిలేసిన అధికారులు



ముళ్లపొదలతో ప్రాణహిత మైదానం వాకింగ్ ట్రాక్

శ్రీరాంపూర్: నస్పూర్ గోదావరి కాలనీ సింగరేణి ప్రాణహిత స్టేడియంలోని వాకింగ్ ట్రాక్ అధ్వానంగా మారింది. కంపెనీలోనే అతిపెద్ద ఏరియా అయిన శ్రీరాంపూర్‌లో ఎక్కువ మంది కార్మిక కుటుంబాలు, ఓసీపీ నిర్వాసిత కాలనీల మధ్య ఈ మైదానంలోని వాకింగ్‌ట్రాక్ వాకర్లకు తీవ్ర అసౌకర్యంగా మారింది. మైదానం ఏర్పాటు చేసినప్పటి నుంచి కంపెనీ అధికారులు నిర్వహణ గాలికొదిలేశారు. అసలే అంతంతా మాత్రాన ఉన్న వాకింగ్ ట్రాక్ ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలమయంగా మారింది. వాకింగ్ ట్రాక్ వెంట తుమ్మ చెట్లు పెరిగాయి. వాకింగ్ చేస్తుంటే కళ్లకు, ముఖానికి, చేతులకు తుమ్మముళ్లు గుచ్చుకుంటున్నాయని క్రీడాకారులు, కార్మికులు వాపోతున్నారు. మరోపక్క వర్షానికి మట్టి కొట్టుకుపోయి ట్రాక్ పూర్తిగా గుంతలు ఏర్పడ్డాయి. రన్నింగ్ చేసే వారి కాళ్లు బెణుకుతున్నాయి. వాకింగ్ ట్రాక్‌పై ఉన్న లైట్లు వెలగడం లేదు. ఆర్మీ ఉద్యోగాల కోసం రోజు 30 మంది యువకులు ఇక్కడ ప్రాక్టీస్ చేస్తున్నారు. వారు సైతం ఇబ్బందులు పడుతున్నారు.

మందుబాబులకు అడ్డాగా..

రాత్రి లైటింగ్ లేకపోవడంతో రాత్రివేళ మందుబాబులకు అడ్డాగా మారింది. మద్యం తాగి పోకిరీలు సీసాలను ట్రాక్‌పైనే పడేస్తున్నారు. మైదానంలో ఉన్న సమస్యలను జీఎం దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. పదేపదే సింగరేణి కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తామని స్టేజీలపై ప్రకటనలు ఇచ్చే కంపెనీ అధికారులు ఆచరణలో మాత్రం ఆమడదూరంలో ఉంటున్నారనడానికి ఇదే నిదర్శనం.

పట్టించుకోవడం లేదు

వాకింగ్ ట్రాక్ అధ్వానంగా ఉంది. ప్రతీరోజు ఉదయం వాకింగ్, రన్నింగ్‌కు వచ్చేవారి సంఖ్య పూర్తిగా తగ్గింది. లైటింగ్ కూడా లేదు. అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు వాకింగ్ ట్రాక్ బాగు చేయాలి. - ఎం.మల్లేశ్, వాకర్

మైదానంలో నీటిగుంతలు..



వాకింగ్ ట్రాక్‌పైకి చేరిన మురుగునీరు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మంచిర్యాల జెడ్పీ బాలుర పాఠశాల మైదానం.. ఇది జిల్లా కేంద్రంలో నడిబొడ్డున ఉన్న కీలకమైన మైదానం. ఇక్కడ ఉదయం, సాయంత్రం వేళ వాకింగ్, జాగింగ్, ఫిట్‌నెస్, యోగా, ఆటలు జరుగుతూ ఉంటాయి. ఈ మైదానానికి ఎలాంటి పర్యవేక్షణ లేక ముచ్చట్లకు, పంచాయితీలకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ప్రస్తుతం వర్షాలు పడుతుండటంతో మైదానం చిత్తడిగా మారుతోంది. ఎక్కడ చూసినా నీటి గుంతలతో నిండిపోతోంది. వాకింగ్, రన్నింగ్ ట్రాక్ ఇబ్బందిగా మారింది. మైదానం చుట్టూ ఉన్న ప్రహరీకి ఆనుకుని ఉన్న మురుగుకాల్వలు లీకేజీతో నీరు చేరి కుంటలను తలపిస్తున్నాయి. అయినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని పలువురు వాకర్లు, క్రీడాకారులు పేర్కొంటున్నారు.

'అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలి'



మాట్లాడుతున్న పున్నం

వేమనపల్లి: కల్లంపల్లి గిరిజనులు సాగు చేసిన పంటలను ధ్వంసం చేసిన అటవీ బీట్ అధికారి సాగర్, సిబ్బంది వెంకటి, రవిపై కేసు నమోదు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పున్నం డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామానికి వెళ్లి పంటలను పరిశీలించారు. కాత, పూతదశలో ఉన్న చిడం లక్ష్మణ్, సమ్మయ్య, ఆలం శ్రీనివాస్ పంటలను ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు.

సాహితీ సంరక్షణ సమితి సమావేశం

మంచిర్యాలటౌన్: జిల్లాకేంద్రంలో ఆదివారం జిల్లా సాహితీ సంరక్షణ సమితి సమావేశాన్ని అధ్యక్షుడు దండనాయకుల వామన్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. సంస్థ గౌరవ అధ్యక్షుడు బిజుమళ్ల ఆనందరావు మాట్లాడుతూ గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా ఆయన సాహితీ సేవలు, రచనలను వివరించారు. తెలుగు సాహిత్యానికి ఆధునికత్వం తెచ్చిన మహాకవిగా కొనియాడారు. కవులు ఘనపురం సంతోశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

భీమారం: మండల కేంద్రంలోని గొల్లవాగుప్రాజెక్ట్ ప్రాంతం నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఆదివారం పట్టుకున్నట్లు ఎస్సై శ్వేత తెలిపారు. మట్టితో వెళ్తున్న ట్రాక్టర్‌ను తనిఖీ చేయగా ఎలాంటి అనుమతి పత్రాలు లేవన్నారు. ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఆమె తెలిపారు.